అందని ద్రాక్షగా సర్కారు వైద్యం



ఈచిత్రంలో కనిపిస్తున్న చిన్నారి కడెం మండలంలోని చిన్నబెల్లాల్ గ్రామానికి చెందిన గోపు సుహాని. ఈనెల 23న ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారిపై కుక్క దాడి చేయడంతో చెంపపై తీవ్ర గాయమైంది.కుటుంబసభ్యులు వెంటనే కడెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. కానీ ఆసుపత్రిలో డాక్టర్, సిబ్బంది లేకపోవడంతో వైద్యం కోసం గంటపాటు నిరీక్షించారు. ఇలా ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులు తరచుగా ఇబ్బంది పడుతూనే ఉన్నారు.

- సమయపాలన పాటించని డాక్టర్, సిబ్బంది
- వైద్యం కోసం గంటల తరబడి నిరీక్షణ
- కడెం పీహెచ్‌సీ తీరిది
- పట్టించుకోని ఉన్నతాధికారులు



ఉదయం పది గంటలకు ఖాళీగా డాక్టర్ కుర్చీ



సిబ్బందిని విచారిస్తున్న డిప్యూటి డీఎంహెచ్‌వో

కడెం: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేదలకు వైద్యం అందని ద్రాక్షగా మారుతోంది. ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించకపోవడం.. రోగులకు శాపంగా మారింది. అత్యవసర సమయంలో చికిత్స అందించి ప్రాణాలు కాపాడాల్సిన డాక్టర్, సిబ్బంది రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. జిల్లాలోనే అత్యధిక ఓపీ, సాధారణ ప్రసవాలు జరుగుతున్న ఈ ప్రభుత్వ ఆసుపత్రిని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. దీంతో నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్న చందంగా మారింది కడెం ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితి.

రోజుకు వంద వరకు..

కానరాని సౌకర్యాలు..

భవనం శిథిలావస్థకు చేరడంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి సీఎం వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి నూతన భవనం మంజూరు చేసి 2009లో ప్రారంభించారు. ప్రస్తుతం సరిపడ డాక్టర్లు, సిబ్బంది లేక ఏళ్లుగా రోగులకు మెరుగైన వైద్యసేవలు అందడం లేదు. ఐదుగురు డాక్టర్లకు గాను ఒక్కరే ఉండగా ఏఎన్‌ఎం, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది కొరత వేధిస్తున్నా.. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. ఆసుపత్రిలో రోగులకు కనీసం దాహం తీర్చుకునేందుకు మంచి నీళ్లు ఉండటం లేదు. మూత్రశాలలు కంపుకొడుతున్నాయి.



కడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

చర్యలు తీసుకోవాలి



విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కడెం ఆసుపత్రి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి. పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలి. మారుమూల గిరిజన గ్రామాలకు ఈ ఆసుపత్రే పెద్ద దిక్కు. కడెం పీహెచ్‌సీని.. సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేసే గిరిజనులకు మరింత మేలు జరుగుతుంది. –ఎస్.రాజేశ్, నచ్చన్ఎల్లాపూర్

ఇద్దరికి మెమో జారీ చేశాం

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై చర్యలు తప్పవు. ఇటీవల కుక్క కాటుకు గురై ఆసుపత్రికి వచ్చిన చిన్నారికి వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించిన స్టాఫ్‌నర్సు రాజు, ఏఎన్‌ఎం ఉమారాణిలకు మెమో జారీ చేశాం. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తాం.

– రాజేందర్, డిప్యూటి డీఎంహెచ్‌వో

నాలుగు వైద్యుల పోస్టులు ఖాళీ..

ఈ ఆసుపత్రికి వైద్యం కోసం వెళితే నిరీక్షణే. డాక్టర్, సిబ్బంది సమయానికి రారు. ఇక ఆదివారం, ఇతర సెలవు దినాల్లో కూడా ఆసుపత్రికి సెలవే.. అన్నట్లుగా ఇక్కడ సిబ్బంది వ్యవహరిస్తారు. ఒక్కోసారి అటెండర్ కూడా ఉండని సందర్భాలు ఉన్నాయి. ఆసుపత్రిలో ఐదుగురు డాక్టర్లకు గాను ఒక్కరే విధులు నిర్వర్తిస్తున్నారు. స్టాఫ్‌నర్సులు ఐదుగురికి గాను ఇద్దరే విధులు నిర్వర్తిస్తున్నారు. డాక్టర్ ఉదయం తొమ్మిది నుంచి నాలుగు గంటల వరకు ఆసుపత్రిలో ఉండాలి.. కానీ డాక్టర్ ఉదయం 10:30 తర్వాతే ఆసుపత్రికి వచ్చి మందే వెళ్తున్నాడని ప్రజలు వాపోతున్నారు. 24 గంటలు అందుబాటులో ఉండాల్సిన సిబ్బంది సైతం ఉండటం లేదని రోగులు పేర్కొంటున్నారు. అటెండర్ ఫోన్ చేస్తే వెంటనే ఆసుపత్రికి వస్తారని అంటున్నారు.

డిప్యూటీ డీఎంహెచ్‌వో సందర్శన..

కుక్కల దాడిలో గాయపడ్డ చిన్నారికి సకాలంలో వైద్యం అందించలేదని విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో డీఎంహెచ్‌వో ధన్‌రాజ్ ఆదేశాల మేరకు సోమవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజేందర్ ఆసుపత్రిని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు.

క్లుప్తంగా

కూలీలకు మజ్జిగ పంపిణీ

ఖానాపూర్: మండలంలోని బావాపూర్(ఆర్) గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు సోమవారం పెంబి జెడ్పీటీసీ, బీజేపీ నాయకులు జానుబాయి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ఎండలను దృష్టిలో ఉంచుకుని ఉపాధి కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శేఖర్, మనోహర్, చిన్న రాజేశ్వర్, కందారావు, మల్లేశ్, సంతోశ్, శ్రీకాంత్, పవన్, సాయి తదితరులు ఉన్నారు.

పిచ్చిమొక్కలు తొలగింపు



మైదానం శుభ్రం చేస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

లోకేశ్వరం: మండలంలోని పంచగుడి గ్రామంలో క్రీడా మైదానంలో పిచ్చిమొక్కలు పేరుకుపోయాయి. దీంతో ఈనెల 23న సాక్షిలో పిచ్చిమొక్కలను తొలగించండి అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన ఎంపీడీవో సల్మాన్‌రాజ్, కార్యదర్శి సోమవారం సిబ్బంది చేత శుభ్రత పనులు చేయించారు.

చెరువు పునరుద్ధరణ పనులు

ఖానాపూర్: మండలంలోని దాసునాయక్‌తండా పరిధిలో పంగిడి చెరువు మరమ్మతులకు సోమవారం ఎంపీపీ మోహిద్ భూమిపూజ చేశారు. అధిక వర్షాల కారణంగా చెరువుకు గండి పడి దెబ్బతినడంతో రూ.15 లక్షలతో మరమ్మతులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు వినీశ్, మల్లేశ్, చిన్నం రవి, జేఈ నవీన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఖానాపూర్: మండలంలోని బీర్నంది పంచాయతీ పరిధిలోని రంగపేటకు చెందిన పొలాస రవి అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయమై గత నెల 20న 'దాతలు సాయం అందించరూ' అనే శీర్షికన సాక్షిలో కథనం ప్రచురితమైంది. దీంతో దాతలు రూ.లక్షా50వేలకు పైగా సాయం అందించారు. సోమవారం బీర్నంది జెడ్పీహెచ్‌ఎస్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రూ.ఐదు వేలు అందజేశారు. లక్ష్మణ్‌రావు, నవీన్‌యాదవ్, ఉపాధ్యాయులు సాయికృష్ణ, గంగన్న, ప్రసాద్ ఉన్నారు.

బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్‌టౌన్: మే 5న నిర్వహించే కాల్వ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు మంత్రికి స్వామివారి తీర్థప్రసాదం అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ చిన్నయ్య, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

ఇంగ్లిష్ పరిజ్ఞానం పెంచుకోవాలి

నిర్మల్‌ఖిల్లా: ప్రతి ఒక్కరూ ఇంగ్లిష్ పరిజ్ఞానం పెంచుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్లభాష విభాగం ఆధ్వర్యంలో ఆంగ్లభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.భీమారావు మాట్లాడుతూ షేక్‌స్పియర్ జయంతి సందర్భంగా దినోత్సవం జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. అధ్యాపకులు డా.అఖిలేశ్‌కుమార్, కదార్ల రవీంద్ర, డా.శంకర్, రజిత, అరుణ్‌కుమార్, పీజీ రెడ్డి, సరిత, పవన్, సిబ్బంది పాల్గొన్నారు.

'బచ్‌పన్'లో గ్రాడ్యుయేషన్ డే



పాల్గొన్న విద్యార్థులు

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని నటరాజ్‌నగర్ బచ్‌పన్ ప్లే స్కూల్‌లో సోమవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా డీఈవో రవీందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు తమ సమయాన్ని పిల్లలకు కేటాయించాలన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, పాఠశాల కరస్పాండెంట్ అయ్యన్నగారి శ్రీధర్, ప్రిన్సిపాల్ రచన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ దినోత్సవం

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ భీమారావు, అధ్యాపకులు ఎస్.రవీందర్, మురళీధర్, వైస్ ప్రిన్సిపాల్ అతిక్‌బేగం, అరుణ్‌కుమార్, పిజి రెడ్డి, రవికుమార్, రమాకాంత్‌గౌడ్, సరితారాణి, నర్సయ్య, శ్రీహరి, శంకర్, ఆఫ్రిన్ పాల్గొన్నారు.

'ఏలేటి'కి ఘనస్వాగతం



గంజాల్ టోల్‌ప్లాజా వద్ద గజమాల వేస్తున్న నేతలు

సోన్: ఇటీవల బీజేపీలో చేరి తొలిసారి నిర్మల్‌కు వచ్చిన ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఆపార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. మండలంలోని గంజాల్ టోల్ ప్లాజా వద్ద గజమాల వేసి తమ అభిమానం చాటుకున్నారు. సరికెల గంగన్న, మార గంగారెడ్డి, సాగర్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దిలావర్‌పూర్: ఏలేటి మహేశ్వర్‌రెడ్డికి స్వాగతం పలికేందుకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు నిర్మల్‌కు తరలివెళ్లారు. దిలావర్‌పూర్‌కు చెందిన నాయకుడు డి.ముత్యంరెడ్డి, దిలావర్‌పూర్ జెడ్పీటీసీ తక్కల రమణారెడ్డి, బీజేపీ నాయకులు వినోద్, పీసరి శైలేశ్వర్, దిలావర్‌పూర్ సర్పంచ్ జంగం వీరేశ్‌కుమార్ ఆధ్వర్యంలో భారీగా బైక్ ర్యాలీగా నిర్మల్‌కు వెళ్లారు.

సారంగపూర్: జిల్లా కేంద్రానికి వచ్చిన మహేశ్వర్‌రెడ్డికి స్వాగతం పలికేందుకు బైక్ ర్యాలీకి మండలంలోని నాయకులు తరలివెళ్లారు. సామల వీరయ్య, కరిపె విలాస్, తిరుమలచారి, నవీన్‌యాదవ్, నరేష్, నారాయణరాథోడ్, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి ఇంటింటికీ సీపీఐ



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి విలాస్

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలో మంగళవారం నుంచి ఇంటింటికీ సీపీఐ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి విలాస్ అన్నారు. నిర్మల్‌లోని సీపీఐ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు, వాటిపై ఉద్యమించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. మంగళవారం నుంచి నెల రోజుల పాటే కొనసాగే ఈ కార్యక్రమం వైఎస్సార్ కాలనీలో ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమవుతుందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవెన శంకర్ హాజరవుతారని.. కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

సంక్షిప్త వార్తలు

సంఘ బలోపేతానికి కృషి చేయాలి

భైంసా: మున్నూరుకాపు సంఘ బలోపేతం కోసం కృషి చేయాలని సంఘం తాలూకా అధ్యక్షులు రోళ్ల రమేశ్ పిలుపునిచ్చారు. సోమవారం బాసర మండల కేంద్రంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తాలూకాలోని అన్ని మండలాల మున్నూరు కాపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో వార్షికోత్సవం

మామడ: మండలంలోని న్యూసాంగ్వి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పూర్వ ప్రాథమిక విద్య వార్షికోత్సవం నిర్వహించారు. ఐదేళ్లు నిండిన చిన్నారులను ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనసూయ, సూపర్‌వైజర్ శ్యామల, అంగన్‌వాడీ టీచర్లు ప్రవీణారాణి, స్వరూపరాణి, సాయిప్రియ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

భైంసారూరల్: మండలంలోని చింతలబోరి ప్రాథమికోన్నత పాఠశాల పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన విషయం తెలిసిందే. ఈ మేరకు సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులను ముధోల్ జాగృతి నాయకులు సన్మానించారు. ముధోల్ జాగృతి కన్వీనర్ బోస్లే పండిత్, ఉపాధ్యాయులు కృష్ణ ఉన్నారు.

సన్మానం

నర్సాపూర్(జి): మండల కేంద్రానికి చెందిన బర్కుంట నరేందర్ బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులయ్యారు. సోమవారం బీజేపీ నాయకులు వారిని శాలువాతో సన్మానించారు. బీజేపీ మండల ఉపాధ్యక్షుడు నవీన్, మాలేపు సాయి కృష్ణ, మహేశ్ పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం

కుంటాల: మండలంలోని అంబకంటిలో సోమవారం ఉపాధిహామీ పనులను ఎంపీపీ అప్క గజ్జారాం యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుధాకర్, ఉపసర్పంచ్ రమేశ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఖానాపూర్: మండలంలోని బీర్నంది పంచాయతీ పరిధి రంగపేట గ్రామంలో ఇటీవల పలువురు మృతి చెందగా సోమవారం బాధిత కుటుంబాలను పెంబి జెడ్పీటీసీ జానుబాయి పరామర్శించారు. ఆమె వెంట గోపాల్‌రెడ్డి, శేఖర్, మోహన్‌రెడ్డి, నారాయణ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

అమ్మవారికి విశేష అలంకరణ

ఖానాపూర్: పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు మూడు రోజులుగా వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు ప్రత్యేక పూజలు, రెండో రోజు గాజులతో అమ్మవారిని అలంకరించారు. మూడో రోజైన సోమవారం అమ్మవారి మూల విరాట్ విగ్రహానికి చీరలతో అలంకరణ చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నామని అధ్యక్షుడు జితేందర్ తెలిపారు. అర్చకులు అభిషేక్ శర్మ పలు పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

శివాలయంలో పూజలు

ముధోల్: మండల కేంద్రంలోని శ్రీపశుపతినాథ్ శివాలయంలో కొలిగల్లీకి చెందిన ముత్యాల రవి–రాణి దంపతులు శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రణీత్ మహారాజ్ ఆధ్వర్యంలో బిల్వార్చన, అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

భక్తుల సందడి

కుంటాల: మండల కేంద్రంలోని ఉమా మహేశ్వరాలయంలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. పండితుడు వినయ్‌పాండే ఆధ్వర్యంలో అభిషేకం, అలంకరణ తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదం అందజేశారు.

బోనాల పండుగ

దస్తురాబాద్: మండలంలోని రేవోజీపేట గ్రామంలో సోమవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో చౌడలమ్మ దేవికి బోనాలు సమర్పించారు. ఈసందర్భంగా ఇంటింటి నుంచి బోనంతో వెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు ముడికే ఐలయ్య యాదవ్, మహేష్, బాలయ్య, గంగన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రోత్సాహకం అందజేత

లక్ష్మణచాంద: పదో తరగతిలో ప్రతిభ కనబర్చే ముగ్గురు విద్యార్థులకు ఏటా ప్రోత్సాహకం అందిస్తామని వైస్ఎంపీపీ కల్పనారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని వడ్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వారు మాట్లాడారు. నల్ల రాంరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు నల్ల విశాల్‌రెడ్డి, వికాస్‌రెడ్డి రూ.ఐదు వేల చొప్పున ప్రోత్సాహకం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గతేడాది పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన ఏదుల రాణి, కొండూరి అమూల్య, భరత్ వైష్ణవి అనే విద్యార్థులకు రూ.ఐదు వేల చొప్పున ప్రోత్సాహకం అందించారు. ప్రధానోపాధ్యాయుడు అశోక్‌వర్మ, ఉపాధ్యాయుడు అరవింద్‌కుమార్, సీఆర్పీ సుధాకర్ పాల్గొన్నారు.

'అవినీతి పాలనకు చరమగీతం పాడాలి'

ఖానాపూర్: రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న సీఎం కేసీఆర్ అవినీతి పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ అన్నారు. సోమవారం మండలంలోని కొత్తపేట్, బావాపూర్(కె) గ్రామాల్లో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. టేకు ప్రకాశ్, పందిరి మోహన్, కొప్పుల భూమేశ్, ఒడ్నాల రాజేశ్వర్, పల్లె అశోక్, రవీందర్‌రెడ్డి, అనిల్‌రావు, కిషన్, రాజన్న, గంగనర్సయ్య, గంగారాజం, గంగన్న తదితరులు ఉన్నారు.

ట్యాంకర్ ద్వారా నీటిసరఫరా

ఖానాపూర్: పట్టణంలోని 12వవార్డు పరిధి సుభాశ్‌నగర్‌లో ట్యాంకర్‌తో తాగునీటి సరఫరాను సోమవారం మున్సిపల్ చైర్మన్ రాజేందర్ ప్రారంభించారు. వేసవిలో నీటి ఎద్దడి విషయమై ఈ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. కౌన్సిలర్ ఫా జి యాబేగం, కమిషనర్ రత్నాకర్ రావు, సలీంఖాన్, తదితరులు ఉన్నారు.



బడికి టాటా

పరీక్షలు ముగిశాయి.. ఫలితాలు ప్రకటించారు. 1 నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు సోమవారం ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేశారు. దీంతో అవి చేత పట్టుకుని విద్యార్థులు ఉత్సాహంగా ఇంటిబాట పట్టారు. మంగళవారం నుంచి పాఠశాలలకు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించింది. జూన్ 12న పునఃప్రారంభం కానున్నాయి. – నిర్మల్‌ఖిల్లా

సోన్ మండల సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ మానసరెడ్డి

సోన్: మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో సోమవారం ఎంపీపీ మానసరెడ్డి అధ్యక్షతన సోన్ మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా శాఖల అధికారులు నివేదికలు చదివి వినిపించారు.

- మండల ఇన్‌చార్జి ఏవో ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలో 2022 సంవత్సరానికి గాను 7,186 మంది రైతుల ఖాతాల్లో రైతుబంధు జమ చేశామన్నారు. ప్రస్తుతం 450 ఎకరాల్లో ఆయిల్‌ఫాం సాగు చేస్తున్నారని.. ఇంకా 900 ఎకరాల్లో పంట సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.
- ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవం చేసుకునేలా గ్రామాల్లోని గర్భిణులకు అవగాహన కల్పిస్తున్నామని న్యూవెల్మల్–బొప్పారం పీహెచ్‌సీ వైద్యురాలు సమత అన్నారు. పీహెచ్‌సీల్లో 50 రకాల పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు 7,451 మందికి కంటివెలుగులో పరీక్షలు నిర్వహించగా 1,439 మంది రీడింగ్ అద్దాలు పంపిణీ చేశామన్నారు. 5,929 మందికి రక్త పరీక్షలు నిర్వహించామని తెలిపారు.
- ఐసీడీఎస్ సీడీపీవో నాగమణి మాట్లాడుతూ మండలంలో 31 అంగన్‌వాడీ కేంద్రాలుండగా ఆరు అంగన్‌వాడీ టీచర్ పోస్టులు, ఆరు ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. త్వరలో నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేస్తామన్నారు.
- మండలంలోని ఐబీ నుంచి మాదాపూర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.14 కోట్లు, మాదాపూర్ నుంచి జాఫ్రాపూర్ వరకు సింగిల్ రోడ్డు నిర్మాణానికి రూ.మూడు కోట్లు మంజూరయ్యాయని ఆర్‌అండ్‌బీ ఏఈ తెలిపారు.
- రెండో విడత గొర్రెలు పంపిణీ చేసేందుకు 215 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని మండల పశువైద్యాధికారి మహేశ్ తెలిపారు.
- అన్ని గ్రామాల చెరువుల్లో పూడికతీత పనులు కొనసాగుతున్నాయని ఏపీవో మంజుల తెలిపారు. గోదావరి మధ్యలో కుర్రులో 70 ఎకరాల్లో భూమి చదును చేయించి నీలగిరి మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సబ్సిడీ కింద చేపల చెరువు, గొర్రెల షెడ్లులు, నీటి కుంటలు ఏర్పాటు చేస్తున్నామని.. రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఇందులో ఎంపీడీవో ఉషారాణి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్‌కు మొబైల్ నెంబర్ లింక్ చేసుకోవాలి

ఖానాపూర్: వరి కొనుగోళ్ల దృష్ట్యా రైతులు తమ ఆధార్ కార్డులకు మొబైల్ నెంబర్లను లింక్ చేయించుకోవాలని ఖానాపూర్ పీఏసీఎస్ సీఈఓ భూమి ఆశన్న ఓ ప్రకటనలో తెలిపారు. పీపీసీ సెంటర్ వారు డాటా ఎంట్రీ చేసేటప్పుడు మొబైల్ నెంబర్‌కు ఓటీపీ వస్తుందని తద్వారా ఓటీపీ ఎంట్రీ చేస్తేనే రైతు వివరాల నమోదుకు అవకాశం ఉంటుందన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

కుంటాల: మండల కేంద్రంలోని రైతువేదికలో సోమవారం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ గంగామణి, వైస్ ఎంపీపీ మౌనిక నవీన్, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ దత్తాత్రి, తహసీల్దార్ కలీం, సర్పంచ్‌లు, ఆర్ఐ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాసమస్యల పరిష్కారంలో విఫలం'

కుంటాల: అధికారంలోకి వచ్చి ఎనిమిదేళ్లు గడుస్తున్నా.. ప్రజాసమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎంపీపీ అప్క గజ్జారాం యాదవ్ పేర్కొన్నారు. సోమవారం కుంటాలలో విలేకరులతో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఈనెల 26న కుంటాల మున్నూరుకాపు సంఘ భవనంలో నిర్వహించే కార్యకర్తల విస్తృత్త స్థాయి సమావేశానికి తరలిరావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంగల్‌రావు, గంగయ్య, జుట్టు దేవేందర్, డైరెక్టర్ ప్రణయ్‌రావు, విఠల్, భోజన్న పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలో జూన్12న ఇంటర్నేషనల్ ఓమోజయ యునైటెడ్ యంగ్ స్టార్ అసోసియేషన్(ఐఏయూవైఎస్ఏ) సంస్థ 11వ వార్షికోత్సవం నిర్వహించనున్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో వార్షికోత్సవానికి సంబంధించిన పోస్టర్‌ను మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించే ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలకు హాజరుకావాలని సంస్థ సభ్యులు కోరారు.

ఆవిర్భావ వేడుకలు విజయవంతం చేయాలి

నిర్మల్‌టౌన్: పట్టణంలోని ప్రతి వార్డులో మంగళవారం బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారు మాట్లాడారు. ఉదయం 10లోపు వార్డులో పార్టీ జెండాలు ఎగురవేసి స్థానిక దివ్యగార్డెన్ లో నిర్వహించే సభకు హాజరుకావాలని కోరారు.మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ, రాజేందర్, సత్యనారాయణ, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

మామడ: గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలను నిర్వహించాలని ఆ పార్టీ మండల కన్వీనర్ పాకాల చంద్రశేఖర్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటలకు గ్రామ అధ్యక్షులు పార్టీ జెండా ఎగురవేయాలని కోరారు.

సారంగపూర్: గ్రామాల్లో బీఆర్‌ఎస్ జెండా ఎగురవేయాలని మండల కన్వీనర్ మాధవరావు అన్నారు.

నేడు భైంసాలో సమావేశం

భైంసాటౌన్: పట్టణంలోని గౌరిశంకర్ గార్డెన్‌లో మంగళవారం బీఆర్‌ఎస్ ముధోల్ నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా గ్రామాలు, మండలకేంద్రాల్లో ఉదయం తొమ్మిది గంటలకు బీఆర్‌ఎస్ జెండాలు ఎగురవేయాలన్నారు. అనంతరం 10.30 గంటలకు భైంసాలో నిర్వహించే సమావేశానికి నియోజకవర్గంలోని పార్టీ అధ్యక్షులు, పాలకులు తరలిరావాలని కోరారు.

పేదలకు 'డబుల్' ఇళ్లు ఇవ్వాలి

నిర్మల్‌చైన్‌గేట్: పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి రాజన్న అన్నారు. సీపీఐ ఎంఎల్ ఆధ్వర్యంలో గాంధీ పార్క్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు సోమవారం ర్యాలీగా వెళ్లారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ధర్నా చేశారు. సొంత స్థలం ఉన్న పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.10 లక్షలు ఇవ్వాలని, రేషన్‌కార్డ్ అప్లికేషన్ పెట్టుకున్న వారికి మంజూరు చేయాలన్నారు. ధర్నాలో ఎం.బక్కన్న, ఆర్.రామలక్ష్మణ్, ఎస్.గంగన్న, కె.లక్ష్మి, వి.మహేందర్, ఎస్‌డీ.మహమూద్, జె.రాజన్న, కె.ఎల్లయ్య, డి.గంగాధర్, పి.మోహన్, డి.సుదర్శన్, ఎస్.లక్ష్మి, వి.సప్తగిరి, బి.పోశెట్టి, గోనె లచ్చన్న పాల్గొన్నారు.

ఒంటికాలిపై వీవోఏల నిరసన

లోకేశ్వరం: తమ సమస్యలు పరిష్కరించాలని వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. లోకేశ్వరంలో వీవోఏల సంఘం మండలాధ్యక్షుడు రమణారెడ్డి, వీవోఏలు సంగీత, గంగాధర్, రాధ, తదితరులు ఉన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు వీవోఏలు ఒంటికాలిపై నిలబడి వినూత్న నిరసన తెలిపారు. వీవోఏల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు లావణ్య, గంగాధర్, రవీందర్, శ్రీలత తదితరులు ఉన్నారు.

సోన్: మండల కేంద్రంలో వీవోఏలు బతుకమ్మ ఆడి నిరసన చేపట్టారు.ఇందులో వివిధ గ్రామాల వీవోఏలు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో వీవోఏల నిరవధిక సమ్మెకు ఉమ్మడి జిల్లా డీసీసీబీ బ్యాంక్ వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్ రెడ్డి సంఘీభావం తెలిపారు.

కుంటాల: మండల కేంద్రంలో వీవోఏలు చేపట్టిన సమ్మె ఐదో రోజుకు చేరుకుంది. సమ్మెకు సర్పంచ్‌లు కనీస్ ఫాతిమా, హైమద్ సంఘీభావం తెలిపారు.